# పేదల ఆరోగ్యానికి భరోసా...

**సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల ఆరోగ్యానికి భరోసా అని ఎక్కడ ఇబ్బంది ఉన్నా కార్పోరేట్ స్థాయి వైద్యం అందేందుకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ చేనేత కాలనీకి చెందిన కె. నర్సింలు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం రూ. 1,25,000ల విలువ గల ఎల్‌ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్యే ఆల అందజేశారు. సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో పేదలకు ప్రభుత్వ అన్ని విధాలా అండగా నిలుస్తుందన్నారు. కాగా ఎల్‌ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

# బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

**ఇటిక్యాల, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద ఆదివారం మండల పరిధిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అనంతరం దేవాలయంలో గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదానాలు అందజేశారు. అనంతరం అర్చకులు న్యాయమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్ర గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా న్యాయమూ ర్తులు కె. కనకదుర్గ, కవితాదేవి, గద్వాల బార్ అసోసియేషన్ సభ్యులు జి. ప్రభాకర్, శేఖర్, అర్చకులు ప్రహ్లాదచారి, బ్రహ్మాచారి, ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్, సిబ్బంది పాల్గొనగా ఎస్సై గోకారి బందోబస్తు నిర్వహించారు.


బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

# పార్టీ శ్రేణులు మరింత కష్టపడాలి...

**బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు :దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** పార్టీ శ్రేణులు మరింత కష్టపడాలని ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేర్చాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం, తిర్మలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్డెరాజపేట రాములు, వడ్డె వెంకటన్న, వడ్డె సత్యన్న, భాస్కర్‌తో పాటు టిడిపి పార్టీకి చెందిన కార్యకర్తలు రామచంద్రయ్య, అంజయ్య, శ్రీనివాసులు, రామచంద్రయ్య, మైలు బాలరాజుతో పాటు పలువురు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# పులకించిన.. మన్యంకొండలు..!

- వైభవంగా ప్రభోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- రథోత్సవానికి పూర్తయిన ఏర్పాట్లు
- దాసంగాలతో స్వామివారికి భక్తుల నైవేధ్యాలు
- గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


దర్శనానికి బారులు తీరిన భక్తులు


మన్యంకొండ వద్ద వెలసిన దుకాణాలు

**దేవరకద్ర,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆదివారం భక్తజనసందోహంతో పులకించిపోయింది. జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు రథోత్సవంలో పాల్గొనడానికి వేలాదిగా తరలివచ్చారు. దీంతో మన్యంకొండ గిరులు భక్తులతో పులకించిపోయాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలలో గతనెల 31న అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తెల్లవారుజామున జరిగే ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామివారి రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరుకానున్నారు. గరుఢవాహనంపై స్వామివారిని తేరుమైదానానికి తీసుకవచ్చి ఈ రథోత్సవ ఘట్టాన్ని నిర్వహించనున్నారు. దీనికిగాను తేరుమైదానం వద్ద పరిసరాలను చదునుచేసి అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థానం వద్ద గట్టి పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వివిద ప్రాంతాలలో పార్కింగ్‌లను ఏర్పాట్లు చేశారు. వివిద ప్రాంతాలనుండి వచ్చే భక్తులు 3కిలోమీటర్ల మేర ఉన్న ఘాటురోడ్డు గూండా నడచుకొంటూ,వివిద వాహనాలలో కొండ పైకి చేరుకొంటున్నారు. దీంతో ఎప్పుడూ నిర్మానుష్యంగా కనిపించే ఘాటు రోడ్డు భక్తులతో కళకళలాడింది. దేవస్థానం పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి.

-వైభవంగా ప్రభోత్సవం..

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద శనివారం అర్ధరాత్రి స్వామివారి ప్రభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది రథోత్సవానికి ఒక రోజు ముందు ఈ కార్యనకమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగాను ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. దేవస్థానం గర్భగుడి నుండి శోభాయమానంగా అలంకరించిన హనమత్‌వాహనంపై స్వామివారిని మెట్లమార్గం గూండా తేరుమైదానం వద్దకు తీసుకవచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణల మద్య సన్నాయివాయిద్యాల మద్య ఈ ప్రభోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి స్వామివారి వివిధ సేవలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాల 5వ రోజు ఈ విధంగా ఈ ప్రభోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు ప్రభోత్సవంలో ఊరేగుతూ స్వార్ణాభరణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ప్రభోత్సవాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ప్రభవాహనాన్ని లాడగానికి పోటీపడ్డారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

-దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు..

మన్యంకొండ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రతీపాత్రమైన దాసంగాలను సమర్పించారు. కొంతమంది తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. కొంత మంది భక్తులు మొక్కుబడి ప్రకారం దేవస్థానానికి ఆవుదూడలను అందజేశారు. దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు చేసి ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులుతీరారు. దీంతో దేవస్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. దేవస్థానం దిగువ కొండ, తేరుమైదానం,కోనేరు ప్రాంతాలలో భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. ఉత్సవాల సందర్భంగా మన్యంకొండలో వివిధ రకాల దుకాణాలు వెలిశాయి.




మన్యంకొండకు తరలివస్తున్న భక్తులు


దాసంగం పెడుతున్న భక్తులు


కోనేరులో భక్తుల పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

# క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి..

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- దేవరకద్రలో ముగిసిన ఆలరఘుపతిరెడ్డి జ్ఞాపకార్థ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ


దేవరకద్రలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఆల


ఆనంద్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** క్రీడాకారులు గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.క్రీడల్లో అవి సహజమన్నారు. దేవరకద్రలో గత నెల 21న ప్రారంభమైన కీర్తిశేషులు ఆల రఘుపతిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ప్రీమియర్ లీగ్ (డిపిఎల్ సీజన్- 2)క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు విధ్యలో అంతర్భాగమన్నారు. చిన్నతనం నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక,మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడారంగానికి ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తుందన్నారు.క్రీడలకు సమయాన్ని కెటాయించివాటిని ప్రోత్సహించడం యువకుల,విధ్యార్థుల బాధ్యత అన్నారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేగాకుంగా క్రీడాకారులను తగు విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కట్టుబడి ఉందన్నారు. శాంతియుత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలన్నారు. క్రీడలకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. అలాగే విధ్యార్థులు పరిక్షల్లో ఉత్తీర్ణత కాకపోయిన,ఉద్యోగాలు రాకపోయిన నిరుత్సాహంతో మానసిక ధైర్యాన్ని కోల్పోయి ఆత్యహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇది మంచి పద్దతి కాదన్నారు.ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని తీసుకరావడానికి నియోజకరవర్గ స్థాయిలో ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని నిర్వహించడం ఎంతో అభినందనీయమని నిర్వహకులను ఎమ్మెల్యే ఆల అభినందించారు.

**విజేతలకు బహుమతుల పంపిణీ.**

దేవరకద్రలో ప్రీమియర్ లీగ్ (డిపిఎల్ సీజన్-2)క్రికెట్ టోర్నీ విజేతలకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా టోర్నిలో గెలుపొందిన సోమశిల సోల్జర్ జట్టుకు ఎమ్మెల్యే ఆల మొదటిబహుమతిగా రూ.60వేల నగదుతో పాటు డీపీఎల్ సీజన్-2 ట్రోఫిని అందజేశారు. అలాగే రెండవ బహుమతిని రన్నర్ రెడ్ రైడర్స్ జట్టుకు రన్నర్‌ట్రోఫీతో పాటు రూ.40వేల నగదును అందజేశారు. టోర్నమెంట్‌లో ఉత్తమకనబరచిన ఆటగాళ్ళకు ఎమ్మెల్యే ఆల అభినందించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, మూడా కార్యవర్గ సభ్యుడు కరణంరాజు,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి,కొండ భాస్కర్‌రెడ్డి,ఉప్పరి సత్యం,శ్రీకాంత్,రంగయ్య గౌడ్,కొండారెడ్డి,దొబ్బలి అంజనేయులు, వెంకటేశ్,శివానంద్,యూత్ నాయకులు మెడికల్‌షాపు రాము,యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి,సయ్యద్ జకి,చిన్న,కొండల్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం..

## ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**పాన్‌గల్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందుబాటులో ఉంచేందుకు వాటి బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం, చింతకుంట గ్రామాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ప్రారంభించారు. జిల్లాలోని మొట్టమొదటగా మన ఊరు మన బడిలో భాగంగా నిర్మించిన ఈ పాఠశాలను ప్రారంభించడం గర్వకారణంగా ఉందని అన్నారు. అన్నారం గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించిన పాఠశాల భవనంతో అధునాతన సౌకర్యంతో పాటు విద్యార్థులకు అనుగుణంగా వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో గల సౌకర్యాలను అవగాహన కల్పించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలన్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మరో కార్యక్రమం కంటి వెలుగు కూడా ప్రతి పేదవాడికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం పట్టణాలలో, గ్రామాల్లో కంటి వెలుగుకార్యక్రమం కొనసాగుతుండగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు డీఈఓ రవీందర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం ఏడువేల కోట్ల రూపాయలను విడుదల చేసిందని ప్రస్తుతం మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో తమ విద్యార్థులను చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశానుసారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు కూడా ప్రారంభం చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫార్మర్స్, మధ్యాహ్న భోజనం ఉచితంగా విద్యను అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీశేఖర్ నాయక్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, పీఆర్‌ఈఈ మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు అనూష రాములు, ఎంపీటీసీ రమాదేవి, లక్ష్మీ, ఠాగూర్ నాయక్, బాలస్వామి, రవీందర్ గౌడ్, పాష, అశోక్ గౌడ్ లతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకున్న మీసాల రాము మాదిగ..




**వీపనగండ్ల,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కళాకారుడు మీసాల రాము మాదిగ ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ కళాకారుల ఉద్యమ కళాకారాల వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కళాకారుడు రాష్ట్రస్థాయి ఉత్తమ నంది అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత మీసాల రాము మాదిగ మాట్లాడుతూ కళాకారుడిగా నన్ను గుర్తించి, రాష్ట్రస్థాయి నంది అవార్డును తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, దరువు ఎల్లన్న, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న చేతులమీదుగా నంది అవార్డు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మండల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తా..!

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హనుమాన్‌గడ్డ తండా గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అక్కడి నుంచి మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మల్కాపూర్ గ్రామ ఎంపిటిసి సునిత రాజేందర్‌రెడ్డితోపాటు 300ల మంది వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారందరిని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కోయిల్‌కొండ మండలానికి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు తెచ్చి మండలాన్ని సస్యశ్యామం చేస్తానన్నారు. బీడు భూములన్ని పచ్చని పంట పొలాలుగా మారుస్తానన్నారు. 200 రూపాయల పింఛన్ నుంచి 2016 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మేనమామలా ముందుండి కళ్యాణలక్ష్మి ద్వారా ఒక లక్ష 16 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శ్రీరామకొండ అభివృద్ధి కోసం 10 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ, యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతుల ఆనందం కోసం ఈ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని అభంగపట్నంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, నారాయణపేట టిఆర్ఎస్ పార్టీ నియోజకర్గ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి. కృష్ణ,వైస్ ఎంపిపి బి.కృష్ణ, మండల రైతు సమన్వకర్త మల్లయ్య యాదవ్, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అభంగపట్నం గ్రామ సర్పంచ్ మాధవి శ్రీనివాస్‌రెడ్డి, హనుమాన్‌గడ్డ గ్రామ సర్పంచ్ తుల్చిబాయ్, ఎంపిటిసి మహేందర్‌నాయక్, రాజేందర్‌నాయక్, కొట్యానాయక్, హనుమంతు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరిన మల్కాపూర్ ఎంపిటిసి


గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే


సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## ప్రసంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళాలు

**దేవరకద్ర ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ బిసి కాలనిలో జరుతున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నిర్మాణ పనులకు ఆదివారం దేవరకద్రకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు మెడికల్‌షాపు రాము రూ.25116 విరాళాన్ని అందజేశారు. అలాగే దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన తిమ్మన్న,బండర్‌పల్లి శివ తమవంతుగా రూ.15వేల విరాళాన్ని అందజేశారు. ఇట్టి దేవస్థానం నిర్మాణపనులకు గత కొన్ని నెలలుగా చాలా మంది



విరాళాలు ఇస్తున్నారు. అందులో భాగంగానే ఈ విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ కొండ భాస్కర్‌రెడ్డి,వెంకటేశ్, గోపాల్,సైకిల్‌టాక్సి వెంకటేశ్,శ్యాం,అరవింద్,శివ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ఘనంగా బీరప్పస్వామి ఉత్సవాలు

**వైభవంగా నందివిగ్రహ ప్రతిష్ఠాపన**

**దేవరకద్ర,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఆదివారం బీరప్పస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నంది విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిని రంగురంగుల విధ్యుత్‌బల్బులతో పాటు మామిడి తోరణాలతో సర్వాంగసుందరంగా అలంకించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకా ంత్,సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి,యంపీటీసీ కిష్టన్న,ఉపసర్పంచ్ నీలి



నరసింహ్ములు,నాయకులు జహంగీర్,కేబీఆర్ గౌడ్,శివకుమార్,కావలి శేఖర్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు,గ్రామపెద్దలు, యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షర్మిలమ్మ ప్రజాప్రస్థానం

## యాత్రలో పాల్గొన్న వనపర్తి జిల్లా నాయకులు..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ప్రజాప్రస్థానం 227వరోజు పాదయాత్రలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లాలో వనపర్తి జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, లింగారెడ్డి జస్వంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సతీష్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు టి.పరమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఆంజనేయులు, జిల్లా నాయకులు మాండ్ల రాము, రేవల్లి మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్, గోపాల్‌పేట మండల అధ్యక్షులు బాలరాజు. నాయకులు తదితరులు పాతయాత్రలో పాల్గొన్నారు.



## బీసీలకు 52%రిజర్వేషన్ కల్పించాలి...

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** దేశంలో నూటికి 56%ఉన్న ఉత్పత్తి కులాలు బీసీలకు



జనాభా నిష్పత్తి ప్రకారం 52% రిజర్వేషన్ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి తిరుమలేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి తిరుమలేష్ మాట్లాడుతూ బడుగు బలహీనా వర్గాల అభివృద్ధికి బీఎస్పీ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీసాలకు రాజ్యాధికారమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలోని బీజేపీ పార్టీ ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు చేస్తున్నరని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు నాగణమోని చెన్నరాములు ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు గట్టు, మన్నెం, అసెంబ్లీ కార్యదర్శి కరుణాకర్, ఘనపురం మండల అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎం.రమేష్, సెక్టార్ అధ్యక్షులు మన్నెం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**సీఎల్పీ నేతకు వాల్మీకుల వినతి**



**ఇటిక్యాల, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతుండగా ఈ సమావేశాల్లోనే వాల్మీకుల చిరకాల ఆకాంక్షను వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే దిశగా కృషి చేయాలని కోరుతూ ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కని కలిసి వాల్మీకులు కోరారు. సోమవారం నుండి శాసనసభ సమావేశాలు కొనసాగుతుండగా వాల్మీకుల తరపున అసెంబ్లీలో మాట్లాడి వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చేబిల్లు ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని భట్టి విక్రమార్కని కోరారు. కార్యక్రమంలో అలంపూర్, గద్వాల వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుమారుడి వివాహ

## మహోత్సవ ఆహ్వాన పత్రిక, క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజాపూర్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** కుచర్కల్ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రిక, క్యాలెండర్ ప్రతిని ఇంటింటికి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్, ఎఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం, వార్డు మెంబర్లు మల్లేష్, రాజుగౌడ్, శివలింగం, నర్సమ్మ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణయ్య, రియాజ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గ్రామ యూత్‌వింగ్ ఉపాధ్యక్షులు శ్రీహరి, శ్రీను, శ్రీశైలం, బాలు, శేఖర్, అభిజ్ఞాన్‌గౌడ్, గ్రామ పెద్దలు, సిఎల్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా మార్పు అవసరం..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో గత రెండు నెలలుగా సబ్ రిజిస్టర్ ఆఫీసు మార్పు కొరకు ఎంతోమంది ఉద్యమాలు చేశారు. అదే విధంగా స్థానికంగా ఉన్న మంత్రి హడావిడిగా గుట్టల్లో సబ్ రిజిస్టర్ ఆఫీసును శిలాఫలకం పెట్టి ఓపెనింగ్ చేయడం చాలా దుర్మార్గమైన విషయమని తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాష అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రికి ఆ రోజుల్లో గుట్టల మధ్యల ఉంటే ప్రజలు ఎట్లా వస్తారు అని కూడా చూడకుండా శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు కానీ ప్రజల దృష్టిలో ఈ మంత్రి చేసిన సబ్ రిజిస్టర్ ఆఫీసును తక్షణమే అక్కడి నుండి తొలగించాలని అచలపక్షాలు, ఎంతో మంది ప్రజలు వాదనలు చేసిన పట్టించుకోలేదని అన్నారు. కానీ స్థానికంగా ఉన్న మున్సిపల్ కౌన్సిలర్లు వ్యతిరేకించిన తరువాత మున్సిపల్ పాలకుల పై రాజ్యాధికారంపై నిప్పులు చెరిగి ప్రజల పక్షాన నిలబడి స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు పై ఒత్తిడి పెట్టి సబ్ రిజిస్టర్ ఆఫీసును మార్చడానికి



సమావేశంలో పాల్గొన్న తెలంగాణ జన సమితి నాయకులు

ప్రయత్నంమే చేసిన కౌన్సిలర్లకు ప్రత్యేకంగా అభినందలు తెలిపారు. ఎక్కడో సబ్ రిజిస్టర్ ఆఫీసును పెట్టడం ప్రజల కోసమా..ఎందుకోసమంటే ఎక్కడో గుట్టల మధ్యలో ఉన్న సబ్ రిజిస్టర్ ఆఫీసు ఉంటే అది ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని కౌన్సిలర్ సభాముఖంగా చెప్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఆలోచనల చేయాలని ఎక్కడైనా, ఎప్పుడైనా అచలపక్షాన్ని ఒక సమావేశానికి పిలవాలని అచలపక్షాన్ని పర్యవేక్షించకుండా స్థానికంగా ఉన్న రాజకీయ బలంతో అధికారం బలంతో హడావుడిగా శంకుస్థాపనలు చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా టౌన్‌లో ఎక్కడైనా సబ్ రిజిస్టర్ ఆఫీసు ఓపెన్ చేయడానికి శిలాఫలకం పెట్టడానికి పూర్తిగా అచలపక్ష సమావేశం పెట్టాలపి అచలపక్ష నాయకత్వాన్ని పిలవండని అన్ని పార్టీ సంఘాలను పిలిచి అభిప్రయాలను తీసుకోని అప్పుడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఓపెన్ చేయాలని అన్నారు. మా ఆలోచన మేరకు కోర్టుకు ఎదురుగా ఉన్న ఆర్ఎంబీ ఆఫీసు కానీ పంచాయితీరాజ్ సంబందించిన ఓపెన్ ప్లాట్ కానీ, రామ టాకీస్ దగ్గర ఉన్న గెస్ట్ హౌస్ అటువంటి బిల్డింగ్ ను తీసుకోండి గ్రామంలో అన్ని విధాలుగా ఉండే ఆఫీసులను ఉపయోగించుకోండని అభిప్రాయాం సూచన మేరకు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ, మండల అధ్యక్షులు పెక్కిలి బాలయ్య, టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు, టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారాం నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కూడా కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని వచ్చే ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం కొనసాగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి కేంద్ర ఇంఛార్జిలు పోలింగ్ బూత్ అధ్యక్షలు టీములుగా ఏర్పాటు చేసుకుంటూ గ్రామాలలో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని బూత్ కమిటీలను, ప్రముఖులను తయారు చేసి గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఫసల్ భీమా యోజన, ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చిన నిధులు గ్రామాలకు వచ్చిన నిధులు అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెకె రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్దుల్లా, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కిశోర్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, మండల ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, కార్యదర్శి రంజిత్‌కుమార్‌రెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు శారద, ప్రధాన కార్యదర్శి నీలమ్మ, శక్తి కేంద్ర ఇంఛార్జి నరేంద్ర, పోలింగ్ బూత్ అధ్యక్షులు శేషు, యుగంధర్, పరశురామ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన బిజెపి కార్యకర్తలు

# వట్టికోట ఆశ్వారుస్వామి వర్ధంతి..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రజల మనిషి గంగు నవల రచయిత వట్టికోట ఆళ్వారుస్వామి 62వ వర్దంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలను అంతమొందించేందుకు తన రచనలతో తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపి కమ్యూనిస్టు నేత ప్రచురణ కర్త పాత్రికేయుడు సేవాశీలి ఉద్యమకర్త ప్రచారకుడు ప్రజాశాలి నల్గొండ ఆంధ్ర మహాసభ జిల్లా అధ్యక్షులు అన్నింటికి మించి తెలుగులో రాజకీయ నవలకు ఆద్యుడు వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి అని అన్నారురుజ ప్రజల బాషను తన సాహిత్యంలో రుచి చూపించి తెలంగాణ నూడి కారణాలతో ఎన్నో రచనలకు వట్టికోట పెద్దపీట వేశారు ఎన్నో రచనలు చేశాడు ఆయన రచనలు నిబద్ధత వాస్తవికత దాగి ఉంటుంద ఆకోవకు చెందిన ప్రముఖ తెలంగాణ రాజకీయ తొలి నవల ప్రజల మనిషి మన తెలంగాణలో రాచరిక వ్యవస్థ కారణంగా జాగీర్దార్ జమీందారుకు ఏ విధంగా నగదు కారు నవలలో వట్టికోట అక్షరాలతో బొమ్మ కట్టారుకావున పొట్టికోట మహాగట్టి కోట అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవి పండితులు బూరోజు గిరిరాజా చారి, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, వైఎస్ఆర్‌పిటీ రాష్ట్ర నాయకులు కోనింటి వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు భాస్కరాచారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వట్టి ఆళ్వారుస్వామి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

# సంతు సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**లంబాడి ఐక్యవేదిక లైవ్ స్టేట్ చీఫ్ కో ఆర్డినేటర్ గుగులోతు రమేష్‌నాయక్**

**వెల్దండ, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్య దైవం ప్రపంచ బంజారాల ఐదవ ధర్మ గురువు సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి ఐక్యవేదిక లైవ్ స్టేట్ కో ఆర్డినేటర్ గుగులోతు రమేష్‌నాయక్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజన జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం లంబాడి ఐక్యవేదిక లైవ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల గోడపత్రికను సర్పంచ్ అంజనాయక్, శంకర్‌నాయక్‌తో కలిసి గుగులోతు రమేష్ నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జన్మదినం అయిన ఫిబ్రవరి 15ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శంకర్‌నాయక్, స్టేట్ కో ఆర్డినేటర్ వీరస్వామి నాయక్, ఇస్లావత్ రమేష్ నాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్, కాదురామ్, హనుమంతు నాయక్, జంగునాయక్, తారాసింగ్, దేశనాయక్, సాధ్యనాయక్, రవినాయక్, రమేష్ నాయక్, పవన్ నాయక్, సంతోష్, ధనరాజ్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

# బ్లాక్ రైస్‌తో..రైతుల కష్టాలకు చెక్..

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త: బ్లాక్ రైస్ సాగు చేస్తే మంచి లాభాలు పొందవచ్చని ఇప్పటికే ఆ పంట పండిస్తున్న కొందరు రైతులు చెబుతున్నారు. దేశీయ వరితో పోలిస్తే దిగుబడి తక్కువే వచ్చినా అధిక లాభాలుంటాయని చెబుతున్నారు. మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులతో బాధ పడుతున్న వారు ఈ బియ్యాన్ని అధికంగా తీసుకుంటున్నారు. ఇందులో విటమిన్ బి.ఇ, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజ విలువలు ఎక్కువగా ఉండడంతో వీటి కొనుగోళ్లకు ముందుకు వస్తున్నారు. ఫెస్టిసైడ్స్ కాకుండా సేంద్రియా విధానంలో సాగు చేసిన పంటకు ఎక్కువ డిమాండ్ ఉంది.

**సాధారణ వరితో పోలిస్తే..**

**ఇది దాదాపు 6అడుగులకు పైగా ఎత్తు పెరుగుతుంది."**



ఈ పంట చేతికి రావడానికి విత్తనం నాటినప్పటి నుండి దాదాపు 6నెలల సమయం పడుతుంది. సాధారణ వరి కంటే తక్కువ దిగుబడి అంటే ఎకరాలకు కేవలం 15-20 బస్తాలు మాత్రమే పండుతుంది. అయినప్పటికీ మార్కెట్ లో ప్రస్తుతం కిలోకు రూ.350-700 వరకు ధర ఉంది. రైతు మంచి ఆదాయం పొందవచ్చు, పెట్టుబడి కూడా రూ.20వేల వరకు అవుతుంది. సాధారణ వరికి మందులు పిచికారీ చేసినట్లుగా దీనికి చేయాల్సిన పని లేదు. కేవలంం సేంద్రియ విధానంలో సాగు చేస్తే సరిపోతుంది. తెగుళ్ల బెడద ఉండదు. ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులు మాత్రం మార్కెటింగ్ విషయంలో కాస్త ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. బియ్యం, వడ్లు, వరి అన్నీ నలుపు రంగులో ఉండడం బియ్యానికి ధర కూడా ఎక్కువ ఉండడంతో కొనుగోళ్లకు ఎవరు ముందుకు రావడం లేదు. ముఖ్యంగా ఈ బియ్యాన్ని పట్టడానికి ప్రత్యేకంగా రైస్ లేకపోవడంతో కూడా సాగుకు రైతులు ముందుకు రావట్లేదు. కాబట్టి బ్లాక్ రైస్‌ను ప్రభుత్వమే అధికారికంగా పరిచయం చేసి, సలహాలు, సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తే బాగుంటుందని రైతులు భావిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు

# వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం..

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్..**

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజీవ్ చౌక్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీపీసీసీ, క్రమశిక్షణ కమిటీ చైర్మెన్, ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి ఆదేశానుసారం నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్ పిలుపునిచ్చాడు. కావున అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ ఫ్లోర్ లీడర్స్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బూత్ ఎంరోలర్స్, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, మహిళా సెల్, మత్స్యకార, దివ్యాంగులు, సోషల్ మీడియా కార్మిక సంఘం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ప్రతి కార్యాకర్త పెద్దఎత్తున తరలివచ్చి నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## సంత్‌సేవాలాల్ మహరాజ్

## ఉత్సవాలకు హాజరైన ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి



**నవాబ్‌పేట, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** నవాబ్‌పేటలో జరిగే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు హాజరు కావాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం ఆహ్వానించారు.

## వివాహానికి హాజరైన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు



**నవాబ్‌పేట, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలంలోని జంగమాయపల్లి యువ నాయకుడు ప్రవీణ్‌చారి వివాహ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిజెవైఎం మండల అధ్యక్షులు బుడ్డోల్ల ఆంజనేయులు, బిజెపి నాయకులు శ్రీశైలం, శ్రీను, రాజు, నరేష్, యాదయ్య, మోహన్, జిల్లా నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## బీజేపీ మండల నాయకుల సన్నాహక సమావేశం..



మండల నాయకులు సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**పెద్దమందడి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పెద్దమందడి మండల నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులుగా నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంట్ అసెంబ్లీ కన్వీనర్ పెద్దమందడి మండల ఇంచార్జీ జింకల కృష్ణయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జింకల కృష్ణయ్య మాట్లాడుతూ బీజేపీ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైన ఉందని దీనికి బీజేపీ నాయకులు కట్టుబడి ఉండి గ్రామాలలో కేంద్రం నుండి అభివృద్ధి కొరకు వివిధ పథకాలను అమలు చేస్తున్న విధివిధానాలను ప్రజలకు తెలియపరచాలిని కోరారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ కేంద్రంలో అమలు చేసుకతన్న పథకాలను గ్రామాల ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత మండల నాయకులకు, బూత్ కమిటీ అధ్యక్షులకు శక్తి కేంద్రాల ఇంచార్జీలకు తదితర కమిటీలకు ఎంతైన ఉందన్నారు. త్వరితగతిన కమిటీలను ఏర్పాటు చేసే ప్రోగ్రాములు చేసి ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ జెండావిష్కరణ ఏర్పాటుకు సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పని చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పూరి చెన్నయ్య, సీనియర్ ఐటీ అధ్యక్షులు విజయ్, నాయకులు అసదుద్దీన్, నందిమల్ల కృష్ణయ్య, విటల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సతీస్, అశోక్, రమేష్, అశ్విని, గోవర్ధన్, రుక్మారెడ్డి, కృష్ణయ్య, జగత్పల్లి విష్ణు, రాములు, గట్లఖానాపూర్ రమేష్, జంగమయ్యపల్లి మెకానిక్ కృష్ణయ్య, రాములు యాదవ్, జిల్లా గొర్ల పెంపకందారుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, వెంకటేష్, బాలరాజు, సంజీవ్, రాఘవేంద్రుడు, రాం, నరేష్, చిన్నమందడి రఘువీరు రెడ్డి, మద్దిగట్ల రాజేష్, కాసీం గిరి, రాజు, సింహం గారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తిమ్మప్పస్వామి కళ్యాణం



**మల్దకల్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యా ణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిం చారు. దేవాలయ ఛైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మధు సూదనాచారి, రమేష్ ఆచారి, దేరేంద్ర, రవి, నాగరాజుశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. రాయచూర్ జిల్లా పల్వల దొడ్డికి చెందిన భీంసేన్‌రావు, వెంకోబారావు స్వామివారి కళ్యాణం జరిపించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.

## మంత్రి నిరంజన్ రెడ్డికి రుణపడి ఉంటాం!

● అల్వాల వికలాంగుడు నాగరాజు



వికలాంగుడికి స్కూటీని పంపిణీ చేస్తున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

**పెద్దమందడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన వికలాంగుడు హరిజన్ నాగరాజుకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృషితో మూడుచక్రాల స్కూటీని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత 40సంవత్సరాల నుండి పుట్టుకతో వికలాంగుడిగా ఉన్న తనను మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తించి మూడుచక్రాల స్కూటీ ని అందజేయడం పట్ల నాగరాజు నిరంజన్ రెడ్డి కి రుణపడి ఉంటానని తెలిపారు. ఆ గ్రామానికి చెందిన మాజీ సింగిల్‌విండో డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## పలిమారు మఠాధీశులు విద్యాదీశ తీర్థశ్రీపాదుల స్వామికి ఘన సన్మానం



శ్రీపాదులు స్వామి వారిని సన్మానిస్తున్న జడ్పీ వైస్ ఛైర్మన్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్.. స్వామి వారిని దర్శించుకున్న వి విశ్వనాథం లక్ష్మీ వెంకటరమణ దంపతులు

**కొత్తకోట, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** కొత్తకోట శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయానికి జగద్గురు మధ్వాచార్య మూలస్థానం ఉడిపి పలిమారు మఠాధీశులు శ్రీశ్రీ 1008శ్రీ విద్యాదీశ తీర్థశ్రీపాదులు స్వామి విచ్చేన సందర్భంగా రాఘవేంద్ర స్వామి సన్నిధానంలో తీర్థ శ్రీపాదులు స్వామి వారి ఆశీర్వాదం తీసకున్నా జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గుంద్రాతి వామన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, మాజీ మార్కెట్ చైర్మెన్ భీమిరెడ్డి, నాయకులు వినోద్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు

● నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు



సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు

**లింగాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూపుతుందని నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో 1.40 కోట్లమంది ప్రజలు దాదాపు 30,40 మంది ప్రజలు దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేంద్ర బడ్జెట్ సామాన్య ప్రజలకు ఊరటనిచ్చే విధంగా లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తూ వారినే ధనవంతులు చేస్తుందని, నిరుపేదల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దేశంలో బిజెపి యేతర రాష్ట్రాలపై కేంద్రం సవతిప్రేమ చూపుతూ ఆర్థిక అసమానతలను తలదించే విధంగా ఉందని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, ఎంపిటిసి ప్రసాద్, బిఆర్ఎస్ కార్యకర్తలు శ్రీను, రాజు, రఘుపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

**మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటస్వామిగౌడ్ మృతిచెందడం బాధాకరం: ఎంపి**



మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు

మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటస్వామిగౌడ్ మృతి చెందడం చాలా బాధాకరమని నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు అన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వల్లభాపూర్ గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఆరుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆయన గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

## 800ల మందికి అన్నదానం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పశువులసంత, హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి ఆవరణలో దాత గుబ్బ ఈశ్వరయ్య సోదరుల సహకారంతో 800ల మందికి అన్నదానం చేశారు. పశువుల సంతలో మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మసత్యం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సంతలో రైతుల ఆకలి తీర్చడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీశైలం, క్లబ్ అధ్యక్షుడు లయన్ కల్మిచెర్ల రమేష్, కార్యదర్శి లయన్ చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, మెంబర్షిప్ కమిటి ఛైర్మన్ గుబ్బకిషన్, పిఆర్‌ఓ అప్పాయపల్లి శ్రీనివాస్, గోవింద్, శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి శివ్వ జగదీశ్వర్, బాదం రఘు, బాదం హరీష్ సభ్యులు పాల్గొన్నారు. కల్వకుర్తి పశువుల సంతలో 400ల మందికి నీలోఫర్ ఆసుపత్రిలో సుమారుగా 400 మందికి అన్నదానం దాతల సహకారంతో చేశామని మరిన్ని సేవలు క్లబ్ ద్వారా అందిస్తామని క్లబ్ అధ్యక్షుడు లయన్ కల్మిచెర్ల రమేష్ చెప్పారు.



## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

● ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమం కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా నిలువనున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కోరంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధికి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు పునరుద్ధరణ, రైతు బంధు, రైతుభీమా పథకాలను తీసుకువచ్చిందన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పల్లె ప్రగతి కార్యక్రమాలు అమలుతో ఆదర్శంగా నలిచిందన్నారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికే మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌలాలి, సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, అధికారులు, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు ప్రతి యేటా కేటాయింపుల శాతం తగ్గుతుంది

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌లో విద్యకు నిధుల శాతం తగ్గిస్తూ వస్తుందని కొఠారి కమీషన్ సిఫారసుల మేరకు 30%కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి జి.వంశీ డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2014-15 సంవత్సరంలో విద్యకు రూ.10,963 కోట్లు కేటాయించారని మొత్తం బడ్జెట్‌లో ఇది 10.89% అన్నారు. 2023-23 సంవత్సరంలో రూ.16,042 కోట్లు కేటాయించారని మొత్తం బడ్జెట్‌లో ఇది కేవలం 6.2% మాత్రమే అన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే ప్రతి ఏటా విద్యకు కేటాయించే నిధుల శాతం తగ్గిస్తూ వస్తున్నారని విమర్శించారు. కేజీ టు పీజీ విద్య మాటలకే పరిమితం అని అన్నారు. సరైన సబ్జెక్టు టీచర్లు, తరగతి గదులు, పాఠశాలలో మౌలిక వసతులు లేవని అన్నారు. మన ఊరు మన బడి కింద వసతుల కల్పన నత్తనడకన ఉందన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రం చేసే స్కావెంజర్లను తొలగించారని, పంచాయితీ పారిశుద్య కార్మికులకు అప్పగిస్తే వారు పని చేయక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లు పెండింగ్ ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేష్, మధు, హేమచందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

## 31వ జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయండి

**అమరచింత, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** 31వ జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని చింతకింది జనార్ధన్ నాస్తిక సమాజం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వనపర్తి జిల్లా నాయకులు విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరచింతలోని జడ్పీ హైస్కూల్ లో ఆదివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ఫిబ్రవరి 11, 12 తేదీలలో గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని చార్వాకాశ్రమంలో జరిగే నాసిక మేళాకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మూఢవిశ్వాసాలను వ్యతిరేకిస్తూ శాస్త్రీయమైన ఆలోచనను అమలు చేయడంతో నాస్తిక సమాజం నిరంతరం పోరాడుతున్నదని కొనియాడారు. నాసిక సంఘం మేళాలో జాతీయ, రాష్ట్ర నాయకులు మేధావులు, కళాకారులు, ప్రముఖులచే చర్చగస్టులు సదస్సులు సెమినార్లు నిర్వహించినట్లు వారు వివరించారు. కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.జాకబ్, ఎస్.డీఅగ్రిప్ప, ఎ.భాస్కర్, ఎస్.భక్తరాజు, మల్లేష్కు, కుతుబ్, ఎ.బుచ్చన్న, ఎస్.అజయ్, సీ.రాజు, ఎం.శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్ కుమార్

## ఉద్యాన విద్యార్థులకు పండ్ల తోటల నర్సరీలలో ఉపాధి అవకాశాలు మెండు

**పెద్దమందడి, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** పండ్ల తోటలకు కావలసిన నాణ్యమైన మొక్కల ఉత్పత్తి సరఫరా డిమాండ్ ల మధ్య భారీ అంతరం ఉందని, అందువల్ల ఉద్యాన నిపుణులకు ఈ రంగంలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం హార్టికల్చర్ డీన్ డా. అడపా కిరణ్ కుమార్ అన్నారు. నాణ్యమైన మొక్కలు ఎంచుకున్నప్పుడే పండ్ల తోటల్లో దిగుబడులు నాణ్యత అధికంగా పొంది రైతులకు తోటల సాగు లాభదాయకంగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన నిధులతో నిర్వహించబడుతున్న తెలంగాణ రాష్ట్రంలో నాన్యమైన మొక్కల ఉత్పత్తికి పండ్ల తోటల స్థాపన, నిర్వహణపై సర్టిఫికేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా వనపర్తి జిల్లా మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు సంగారెడ్డి లోని ఫల పరిశోధన స్థానాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డా.కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్టార్ట్ అప్ యుగంలో పైపుణ్యం ఉంటేనే విజయం వర్తిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రమంతా పండ్ల తోటల నర్సరీలకు అత్యంతమేలైన వాతావరణం కలిగి ఉందని దీన్ని ఔత్సాహికులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సందర్శనలో భాగంగా వేరుమూలం, సయాన్ లక్షణాలు, వాటి ఎంపిక, మొక్కలు అంటుకట్టే విధానం, తక్కువ ఖర్చుతో నాణ్యమైన అంటు మొక్కలు ఉత్పత్తిఅందులో తీసుకోవాల్సి జాగ్రత్తలను శాస్త్రవేత్త డా.పి.హరికాంత్ వివరించారుజ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.పిడిగం సైదయ్య. డా.జె.శ్రీనివాస్, డా.నితీష్ విద్యార్థులు, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు అంటుకట్టే విధానం వివరిస్తున్న దృశ్యం

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**టియుడబ్ల్యుజెహెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమమే తమ లక్ష్యమని టియుడబ్ల్యుజెహెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని టిఎన్‌జిఓ కార్యాలయంలో టియుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మహాసభలను నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు యూనియనన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ మారుతి సాగర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుతి సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ అకాడమి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. కోవిడ్ సమయంలోనూ జర్నలిస్టులను ఆదుకున్నట్లు గుర్తు చేశారు. ఫిబ్రవరి 7న నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టిడబ్ల్యుజె సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కిశోర్, నరేష్‌మిత్ర, న్యూస్ ఛానల్ ఛైర్మన్ ఎం.వి. రమణ, టివి9 జిల్లా ప్రతినిధి సమీ, సూర్య అలీం, ఎహెబ్ సిద్ధిఛ, జాఫర్, తక్కి హుస్సేన్, హలిం, షాబుద్దిన్, వాసిం, శేఖర్, చంద్రశేఖర్‌గౌడ్, అనిల్, మిత్ర న్యూస్ కెమెరామెన్ అనిల్, ధర్మేందర్, రాజు, వెంకటేష్‌తో పాటు భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రప్రధాన కార్యదర్శి మారుతిసాగర్

## టియుడబ్ల్యుజెహెచ్ 143 మహాసభను జయప్రదం చేద్దాం

### రేపు నాగర్‌కర్నూల్ సభకు ఏర్పాట్లు పూర్తి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యుజె ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, యూనియన్ నేతలు జెమిని సురేష్, చందునాయక్, దినకర్‌రావు, నాగశేషయ్య, శేఖరాచారి, అహ్మదుల్లాఖాన్, నేషనల్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎండి రావుఫ్, నాగశేషయ్య, అచ్చంపేట శ్రీను, చంద్రశేఖర్‌రావు, రాజేష్‌గౌడ్, తిప్పర్తి విజయ్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గం.లకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల రూబీ గార్డెన్‌లో సభ ప్రారంభం అవుతుందన్నారు. అంతకు ముందు ఉయ్యాలవాడ సమీపంలో జర్నలిస్టులకు కేటాయించిన నాలుగు ఎకరాల స్థలంలో జర్నలిస్టు భవన్‌కు మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ, ఎంపి రాములు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జయపాల్ యాదవ్, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలు పూజ నిర్వహిస్తారని వారు తెలిపారు. అనంతరం పట్టణంలోని రూబి గార్డెన్స్‌లో జరిగే మహాసభలకు వీరు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై సభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వీరితో పాటు నాయకులు ఉమాశంకర్, పి.వెంకటస్వామి, ఖానాపురం ప్రదీప్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టియుడబ్ల్యుజె యూనియన్ నేతలు

## మాణిక్‌రావు థాక్రేను కలిసిన రాజమూరి శ్రీనివాసులు



మాణిక్‌రావు థాక్రేతో శ్రీనివాస్‌రావు

**దేవరకద్ర, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్‌రావు థాక్రేను దేవరకద్రకు చెందిన టిపిసిసి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు కలిశారు. హైద్రాబాద్‌లోని గాంధిభవన్‌లో ఆదివారం పిసిసి ఓబిసి రాష్ట్ర కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన థాక్రేను రాజమూరి శ్రీనివాసులు కలిసి దేవరకద్ర నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని వివరించారు. పలు సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, ఏఐసిసి కార్యదర్శి నదీంజావేద్ తదితరులు పాల్గొన్నట్లు రాజమూరి శ్రీనివాసులు తెలిపారు.

## జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్‌కు పరామర్శ



ఆలయ మాజీ చైర్మన్ పరామర్శిస్తున్న యువజన నాయకుడు ఆర్. కిశోర్

**అలంపూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని జల్లాపురం గ్రామానికి చెందిన ఆలయ మాజీ చైర్మన్ గతకొన్ని రోజుల క్రితం బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ యువజన నాయకుడు ఆర్. కిశోర్ వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మానవపాడు రైతు సమితి సమన్వయ అధ్యక్షులు వెంకటేష్ ఆహ్వానం మేరకు వారి ఇంట్లో జరిగిన శివస్వాముల పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఘనంగా శ్రీసంత్ రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు



సంత్ సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** హైందవ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం భక్తి ఉద్యమాన్ని నడిపిన మరో అవతార పురుషుడు శ్రీ సంత్ రవిదాస్ మహారాజ్ అని నాగర్‌కర్నూల్ జిల్లా, దళితమోర్చా అధ్యక్షులు, కురుమిద్దె యాదగిరి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్‌లో ఆదివారం రవిదాస్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఆనాడు దేశంలో మొఘల్ దండయాత్ర, మరోపక్క అంటరానితనం పేరుతో దేశమంతా కకావికలం అవుతున్న సందర్భంలో దేశంలో అంటరానితనం అస్పృశ్యతలను రూపుమాపడం కోసం ఎంతో కృషి చేసిన మహనీయులని కొనియాడారు. వారి బాటలో మనమందరం పయనిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివకుమార్, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, శివ, శేఖర్, రామునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## చీరకు నిప్పంటుకుని చికిత్స పొందుతున్న మహిళకు ఆర్థిక సాయం



చికిత్స పొందుతున్న మహిళ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**గండీడ్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా, గండీడ్ మండలం, జంగంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న మహిళ మొగులమ్మ ఫిబ్రవరి 1, 2023న మధ్యాహ్న భోజనం తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని తీవ్ర గాయాలపాలై మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితుల్లో చికిత్స తీసుకుంటున్న వైనం చోటు చేసుకుంది. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి ద్వారా తెలుసుకున్నటువంటి డైట్ 2005,07 బ్యాచ్, మహబూబ్‌నగర్ కళాశాల ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా వారి ద్వారా నిర్వహిస్తున్న స్నేహమయి ట్రస్టు ద్వారా మొత్తం 26 వేల రూపాయలు ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి పెద్ద కూతురు వెంకటమ్మకు అందించి మానసికంగా ధైర్యం చెప్పారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని తమకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వసంతపురం రాజు, రఘురాంశర్మ, కృష్ణారెడ్డి, బిచ్చయ్యగౌడ్, శ్రీను, శివకుమార్, వెంకటేష్, రమేష్, సంపత్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం

● పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజీవ్ చౌక్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీపీసీసీ, క్రమశిక్షణ కమిటీ చైర్మెన్, ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి ఆదేశానుసారం నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుచీర్ల చందర్ పిలుపునిచ్చాడు. కావున అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్స్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బూత్ ఎన్‌రోలర్స్, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, మహిళా సెల్, మత్స్యకార, దివ్యాంగులు, సోషల్ మీడియా కార్మిక సంఘం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ ప్రతి కర్యాకర్త పెద్దఎత్తున తరలివచ్చి నిరసన కార్యక్రమం విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 8న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఈనెల 8వ తేదీ ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీప్రభు వినయ్ ఆధ్వర్యంలో మధ్యా హ్నం 2గంటలకు 7వాహనాలకు ఎక్సైజ్ స్టేషన్ వనపర్తి లో వేలం నిర్వహిం చడం జరుగుతుందని ఆసక్తి గలవారు రూ.5వేల డిపాజిట్ చేసి వాహనాల వేలంలో పాల్గొనాలని వనపర్తి ఎక్సైజ్ సీఐ ఎ.సుభాష్ చందర్ తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా నర్సిములు



నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్

**పెద్దేముల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా తెరువటి నర్సిములు ఎన్నికయ్యారు. శనివారం జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.వినయ్‌కుమార్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించగా సంఘ సభ్యులను ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంబాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా తెరువటి నర్సిములు, ప్రధాన కార్యదర్శిగా సంగెం నర్సిములు, కార్యవర్గ సభ్యులుగా బి.నారాయణ,యం.రాములు, జి.చంద్రప్ప, టి.నరేందర్, ఎస్.అనంతయ్య,చాపల వెంకటయ్య, టి.రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తెరువటి నర్సిములు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. సహకార సంఘ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికల అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెరువటి జెట్టెప్ప, తలారి బందెప్ప, ముదిని లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగ్గంగూడలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం : సర్పంచ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో కంటి వెలుగు శిబిరం సోమవారం ఉదయం ప్రారంభం అవుతుందని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో గ్రామపంచాయతీ హెల్త్ సెంటర్‌లో కంటి వెలుగు శిబిరం నిర్వహించబడుతుందన్నారు. జగ్గంగూడ,సంపన్‌బోల్, జగ్గంగూడ కాలనీ ప్రజలు అందరు కూడ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 6వ తేదీ నుంచి 18వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి సూచించారు.

## భక్తి ఉద్యమం చేసిన గొప్ప ఋషి సంత్ రవిదాస్

**సంత్ రవిదాస్ సేవలు మరువలేనివి : మాజీ ఎంపీ కోండ విశ్వేశ్వర్ రెడ్డి**



**మొయినాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :**
సమాజాన్ని ఒకదాటిపైకి తెచ్చి అన్ని వర్గాలను కలపడం కోసం భక్తి ఉద్యమం చేసిన మహ ఋషి సంత్‌రవిదాస్ అని బీజేపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి బంటు జ్ఞానేశ్వర్ అన్నారు. మొయినాబాద్ మండల చౌరస్తాలో ఆధ్వర్యంలో సంత్‌రవిదాస్ గారి జయంతి వేడుకలను బంటు జ్ఞానేశ్వర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మాజీ ఎంపీ కోండా విశ్వేశ్వర్‌రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంత్‌రవిదాస్ ఈ సమాజానికి చేసిన సేవలు, ఆయన చెప్పిన నీతులు, సమాజ నిర్మాణ పునాదలు నేటికి కోత్తగానే కనబడుతున్నాయని అన్నారు, బంటు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ సమాజాన్ని ఏకదాటిపైకి రావడానికి, అన్ని కులాలు సమానంగా ఉండాలని భక్తి ఉద్యమం చేశాడని అన్నారు, నేటి సమాజానికి సంత్‌రవిదాస్ యోక్క ఆచరణలు ఎంతో అవసరమన్నారు, ఈయన ప్రజల మధ్య సామాజిక బేదాలను తొలగించి ఆధ్యాత్మిక స్వాతంత్రత వైపు ఐక్యతను ప్రోత్సహించారని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు నడువాలని తెలిపారు. దేవుని వద్ద కులాలు ఉండవని ఆయన తెలిపారు, ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు బోక్క నర్సింహరెడ్డి, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, సన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు మధుసుదన్‌రెడ్డి, ఎస్సిమోర్చ మండల అధ్యక్షులు వెంకటేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, వెకటేష్ గౌడ్, సినియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మండల కార్యాదర్శి మాధవరెడ్డి, తధితరులు పాల్గోన్నారు,

## వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చౌడపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మరికల్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం మరియు వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పరిగి బిజెపి యువనేత మిట్ట పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేవారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజరి కృష్ణ మోహన్ శర్మ,ఆలయ ధర్మకర్త జయమ్మ, లక్ష్మీనారాయణ చిన్న మల్లికార్జున్ సత్య కుమార్,సర్పంచ్ పాండు రంగయ్య,నరసింహా రెడ్డి,నడిమింటి శివ కుమార్,పాండురంగ చారి,బిజెపి అధ్యక్షుడు బందయ్యా,మైపాల్, శరత్,శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, భక్తులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

**చౌడపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :**
బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటామని యువనేత బిట్ట పరమేశ్వర్ రెడ్డి అన్నారు.చౌడపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త దశరథ్ తండ్రి ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకున్న మిట్ట పరమేశ్వర్ రెడ్డి కార్యకర్త ఇంటికి వెళ్లి పరామర్శించి ,ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నర్సింలు,మండల అధ్యక్షుడు బందయ్య,సీనియర్ నాయకులు పెంటయ్య గుప్త,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,వివిధ మండలాల అధ్యక్షుడు మైపాల్,ఆంజనేయులు,విరపూర్ వెంకటేష్,జనార్ధన్ ,తిరుపతి రెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడు శరత్,శ్రీను, రమేష్,నరేష్,రాఘవేంద్ర,రమేష్,పాల్గొన్నారు.



# ఆనందాల హరివిల్లు..

-పర్యాటకానికి పెరుగుతున్న ఆదరణ..
-వారాంతంలో పర్యాటకులతో కిటకిటలాడుతున్న అనంతగిరి..
-క్యాంపింగ్ లో హరివిల్లు రిసార్ట్ దే పై చేయి..

**వికారాబాద్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**
ప్రస్తుత యాంత్రిక జీవనంలో పిల్లలు మొదలు పెద్దల వరకు ఉరుకులు పరుగులు పెట్టడమే సరిపోతుంది. బడికి వెళ్ళే పిల్లాడి నుంచి ఉద్యోగం చేసే పెద్ద వాళ్ళ వరకు వత్తిడికి గురవుతున్నారు. ఈ వత్తిడి నుంచి బయట పడాలంటే ప్రకృతి బాట పట్టాల్సిందే. అతి తక్కువ సమయంలో..అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి అందాలను వీక్షించి సేద తీరాలంటే అనంతగిరి కి రావాల్సిందే. వికారాబాద్ ప్రాంత ప్రజలకు ప్రకృతి ప్రసాదించిన వరం అనంతగిరి కొండలు కావడంతో పర్యాటకుల అభిరుచికి తగ్గట్లుగా రిసార్టులు ఈ ప్రాంతంలో వెలిశాయి. పర్యాటకులను ఆకర్షించే విధంగా రిసార్ట్‌లలో క్యాంపింగ్‌లు, అడ్వెంచర్ గేమ్స్‌ను రిసార్ట్ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వారాంతం, ఇతర సెలవు దినాలు వస్తే చాలు అనంతగిరి పరిసర ప్రాంతాల్లోని రిసార్ట్‌లు పర్యాటకులతో కిటకిటలాడుతున్నాయి.ముఖ్యంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో వెలసిన హరివిల్లు రిసార్ట్ క్యాంపింగ్ లో మొదటి స్థానంలో నిలుస్తుంది. హైదరాబాద్ నగరానికి వికారాబాద్‌లోని అనంతగిరి చేరువలో ఉండటంతో..సెలవు దినాలు వస్తే చాలు అనంతగిరి అటవీ ప్రాంతం పర్యాటకులతో కిటకిటలాడుతుంది.

**-అటవీ అందాల నడుమ సేదతీరేందుకు విడిది శిబిరాలు..**
పచ్చని అడవి, చుట్టూ కొండలు, గుట్టలు, పంట పొలాల మధ్య గడిపేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. వారాంతంలో పర్యాటకులు క్యాంపింగ్ కల్చర్ (శిబిరంలో విడిది)కి మరింత మక్కువ చూపుతున్నారు. పర్యాటకుల ఆసక్తిని గుర్తించిన రిసార్టు నిర్వాహకులు అడ్వెంచర్ గేమ్స్‌ను జోడిస్తూ ఆటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళ పచ్చికబయళ్ల మధ్య రాత్రి విడిదికి రిసార్టులు ఆహ్వానం పలుకుతున్నాయి. ప్రకృతి ఒడిలో రిసార్టు వెలిసిందా అన్నట్లుగా రిసార్టును తీర్చిదిద్ది పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నారు. వికారాబాద్ అనంతగిరి కొండల పరిసర ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాల ు రిసార్ట్ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. వేలాది మంది పర్యాటకులు నిత్యం వికారాబాద్ అనంతగిరి ప్రాంతంలోని రిసార్ట్‌లలో విడిది చేసేందుకు వస్తున్నారు. వారాంతంలో ఎక్కువ మంది పర్యాటకులు కోట్పల్లి ప్రాజెక్టులో బోటింగ్ చేసేందుకు, అనంతగిరి అటవీ ప్రాంతంలో విడిది చేసేందుకు వస్తున్నారు. దీంతో పర్యాటకుల తాకిడి పెరిగి అనుబంధ రంగాలు అభివృద్ధి చెందటంతో పాటు స్థానికులకు ఉపాధి అవ కాశాలు మెరుగవుతున్నాయి. కోటపల్లి ప్రాజెక్టులో చెదురుమదురు సంఘటనలు చోటు చేసుకోవడంతో..ప్రాజెక్టు చుట్టూ కంచె వేసే పనిలో సంబంధిత శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

**-మొదటి స్థానంలో హరివిల్లు రిసార్ట్...**
జిల్లా కేంద్రానికి సమీపంలో.. అనంతగిరి అందాల నడుమ.. కేరెల్లి గ్రామ సమీపంలో 40 ఎకరాల విస్తీర్ణంలో హరివిల్లు రిసార్ట్ నెలకుంది. ఈ రిసార్ట్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు వేలాదిమంది పర్యాటకులకు చక్కటి ఆహ్లాదాన్ని నిర్వాహకులు అందిస్తున్నారు. పర్యాటకుల అభిరుచికి తగ్గట్లుగా రిసార్ట్‌లో చలి మంటలు వేసి, క్యాంపింగ్ లు నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా 50 వేలకు పైగా క్యాపింగ్ శిబిరాలు ఉన్నాయని, వాటిల్లో అనంతగిరిలో వెలిసిన హరివిల్లు రిసార్టే పైచేయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రతినెలా మూడు వేల మంది పర్యాటకులు రిసార్ట్ కు వచ్చి వెళ్తుంటారని నిర్వాహకులు తెలిపారు.

**-ఆహ్లాదం తోపాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నాం**
**: హరివిల్లు రిసార్ట్ యజమాని గంగాధర్ రావు**
అనంతగిరి అటవీ అందాల మధ్య హరివిల్లు రిసార్ట్‌ను గత పది ఏళ్ల క్రితం నుంచి కొనసాగిస్తున్నాం. రిసార్ట్‌కు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచడం తోపాటు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. దాదాపు 100 మంది నిరుద్యోగ యువత హరివిల్లు రిసార్ట్ లోనే ఉపాధి పొందుతున్నారని రిసార్ట్ యజమాని గంగాధర్ రావు తెలిపారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు అహ్లాదాన్ని పంచేందుకు ఆకర్షించే గేమ్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఈ పోటీలలో గెలుపొందిన పర్యాటకులకు బహుమతులు ప్రధానం చేస్తాం. పర్యాటకులు వచ్చి వెళ్లేంతవరకు సిసి కెమెరాల నిఘాలో తమ సిబ్బంది వారి వెంటే ఉండి తగిన భద్రత కల్పిస్తాం. సంబంధిత శాఖ అధికారులు సహకరిస్తే హరివిల్లు రిసార్ట్‌ను మరింత అభివృద్ధి పరిచి రాబోయే రోజుల్లో వెయ్యి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాం.



అనంతగిరిలోని హరివిల్లు రిసార్టు



ఫైర్ క్యాంపునకు వచ్చిన పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన గుడారాలు



లైవ్ మ్యూజిక్‌లో పర్యాటకుల కేరింతలు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

-ఆంబోతుతండా యువతకు క్రికెట్,వాలీబాల్ కిట్లు పంపిణీ
-గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం
-ప్రగతి నివేదన యాత్రలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



యువతకు వాలిబాల్,క్రికెట్ కిట్లను అందజేస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి (బంటి)

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
గ్రామీణ క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి (బంటి) అన్నారు.ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 14వ రోజు శనివారం రాత్రి మంచాల మండలం ఆంబోత్‌తండా గ్రామంలో జరిగింది.గ్రామంలోని ప్రతి కాలనీలో,ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి..చేయాల్సిన పనులను ప్రజలకు వివరించారు. అదే విదంగా సమస్యలు అడిగి తెలుసుకోని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధిలో భాగంగా గన్‌గల్ గ్రామం నుండి లోయపల్లి వరకు సుమారు రూ.32 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేసినట్లు చెప్పారు.గ్రామంలో బిటీ రోడ్డు,అండర్ డ్రైనేజి,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ తదితర అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.2.11కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.ప్రజల కోరిక మేరకు గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి త్వరలో ప్రహరి నిర్మాణం పూర్తి చేయిస్తానని హామి ఇచ్చారు.సోంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకుంటే ప్రభుత్వం రూ.3లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.ఖాళి స్థలయం ఉండి ఇళ్లు లేని వారు మీ సేవాలో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.సంత్ సేవాలిల్ విగ్రహాన్ని రంగాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తామని అన్నారు.గ్రామంలోని యువతకు వాలిబాల్,క్రికెట్ కిట్లను అందజేశారు.పాదయాత్రలో మార్కెట్‌కమిటి చైర్మన్ చంద్రయ్య,పార్టీ మండల అధ్యక్షులు చీరాలు రమేష్,ఎంపిపి నర్మద లచ్చిరం,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు హరికృష్ణ, సర్పంచ్ రఘు,బిక్షునాయక్,ఉపసర్పంచ్ బద్రినాథ్ గుప్త,ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్,తీళ్లపల్లిగూడ ఎంపిటిసి సుకన్య,ప్రధాన కార్యదర్శి బహుదూర్,నాయకులు సికిందర్,రవి, కష్నునాయక్, బాలు,టిల్లు,అంజమ్మ,బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తిదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి రావడం ఖాయం

- మహబూబ్‌నగర్ పార్లమెంటరీ ప్రభారి
- శ్రీవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఇతర పార్టీల నాయకులు భారీగా బిజెపిలో చేరిక

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :**
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మహబూబ్‌నగర్ పార్లమెంటరీ ప్రభారి అన్నారు. ఆదివారం షాద్‌నగర్ బీజేపీ పార్టీ కార్యాయలంలో నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తూరు మండల అధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. వీరికి మహబూబ్‌నగర్ పార్లమెంటరీ ప్రబారి, శ్రీవర్ధన్‌రెడ్డి, ఆశోక్‌గౌడ్, అందేబాబయ్య, మిధున్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రబారి మాట్లాడుతూ... దేశంలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ విజయ పథంలో దూసుకుపోతుందని, పార్టీ సిద్ధాంతలు నచ్చిన చాలా మంది నాయకులు నేడు పార్టీలో చేరుతున్నారని, ఇదీ ఎంతో శుభాసూచికమని, రాష్ట్రంలో బీజేపీ పార్టీ క్రమంగా బలం పెంచుకుంటుందని అన్నారు. పార్టీలో చేరుతున్న నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని, రాబోయే రోజుల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని ఆయన అన్నారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో, షాద్‌నగర్‌లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఇతర పార్టీల్లో చాలా మంది నాయకులు ఇబ్బందులు పడుతున్నారని, బీజేపీ పార్టీలో అలా ఉండదని, కష్టపడ్డ ప్రతి కార్యకర్త ఎదగడానికి బీజేపీ పార్టీ అన్ని విధాలుగా సహాకరం అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలతో ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నారో ఆ మోసాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 10 నుంచి 25 వరకు జజరిగే కార్నర్ మీటింగ్‌లలో విజయవంతం చేయాలని, టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మాగౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, సుధాకరప్ప, దేవేందర్‌రెడ్డి, మాణిక్యం, జె.నర్సింహా తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న నాయకులతో బీజేపీ నాయకులు

## జంగారెడ్డిపల్లిలో అగ్రాఫీడ్ ఫ్యాక్టరీ రావటం శుభపరిణామం

**ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా అగ్రాఫీడ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఫిబ్రవరి15,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా అగ్రాఫీడ్ ఫ్యాక్టరీ ప్రారంభించటం మండలానికి శుభపరిణామమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో కాళ్ళ దానను తయారు చేసే ఫ్యాక్టరీని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీతో రైతులకు మేలు చేకూరుతుందని ఆయన అభినందించారు.ఫ్యాక్టరీ యాజమాన్యం ఇక్కడ ప్రాంతంలో నెలకొల్పటం మనందరికి గర్వకారణం అన్నారు.రాబోయే రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గానికి మరిన్న ఫ్యాక్టరీలు ,పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి కాళ్ళ ధానను తీసుకోచ్చేందుకు అధిక ధరలు అయ్యే అవకాశం ఉండేదని ప్రస్తుతం విష్ణుసహ్రస అగ్రఫీడ్ ఫ్యాక్టరీతో తక్కువ ధరలో లభించే అవకాశం ఉందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి,ఫ్యాక్టరీ యాజమానులు కెఎస్ఎన్ రాజు,రంగారాజు,సర్పంచ్‌లు శ్యాంసుంద ర్ రెడ్డి,ధరణీ శివ శంకర్‌రెడ్డి,ఈశ్వర్ నాయక్,లలతి జానయ్య,దాసరి కిష్టమ్మ, చంద్రయ్య,గ్రామస్థులు మోహన్ రెడ్డి,జైపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,కుమార్,బిమ్లా నాయక్,యాదయ్య, జంగయ్యతో పాటు ఆయా గ్రామాల రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా రత్న అవార్డుకు ఎంపికైన ఎర్రన్‌పల్లి శ్రీనివాస్

**కొడంగల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త**
కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి (ఎర్రన్‌పల్లి) గ్రామానికి చెందిన తెలంగాణా ఉద్యమకారుడు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్‌ను జాతీయ విద్యాచ రత్న నేషనల్ ఆవార్డుకు ఎంపికైనట్లు జాతీయ ఆవార్డు కమిటీ వారు ప్రకటించారు.బహుజన సాహిత్య అకాడమీ(బీఎస్ఏ) జాతీయ కమిటీ అద్వర్యంలో 2023 సంవత్సరానికి గాను జాతీయ విద్యా రత్న నేషనల్ ఆవార్డుకు శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు.ఆవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చెర్మేన్ జాతీయ అద్యక్షులు నల్ల రాధాకృష్ణ ఆవార్డు ఆహ్వాన పత్రాన్ని హైద్రాబాద్‌లోని బహుజన సాహిత్య ఆకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏడాది ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు,రచయితలు,కవులు,స్వచ్ఛంధ సంస్థలకు ఈ ఆవార్డు అందజేయనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈ సంవత్సరం మార్చి 12న ఆంద్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 6వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా విద్యా తర్న నేషనల్ ఆవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.సౌత్ ఇండియాలో అంధ్రప్రదేశ్,తెలంగాణా తమిళనాడు,కర్నాటక,కేరళ,పుదుచ్చేరి తదితర రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది డెలిగేట్స్ కాన్ఫరెన్స్‌కు హజరుకానున్నట్లు తెలిపారు.ఈ ఆవార్డు లేఖను అందజేసిన వారిలో బీఎస్ఏ తెలంగాణా అద్యక్షులు గౌతం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




ఆవార్డు లేఖను అందుకుంటున్న ఎర్రన్‌పల్లి శ్రీనివాస్

## తుర్కపల్లిలో శ్రీపెద్దమ్మతల్లి దర్శించుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్



తుర్కపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగ జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొని దర్శించుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్న ఆలయ చైర్మన్ డి.ముత్యాలు, నాయకులు కె.నర్సింగ్‌రావు, పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
తుర్కపల్లి గ్రామంలో ఆదివారం శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగ పెద్దమ్మ పండుగను గ్రామ ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. మూడు రోజుల నుంచి జాతర (పండుగ) ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం ఉదయం మాజీ మంత్రి,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తుర్కపల్లి గ్రామాన్ని సందర్శించి శ్రీపెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను ఆలయ చైర్మన్ డి.ముత్యాలు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, ఆలయ చైర్మన్.డి.ముత్యాలు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పూడూరులో ఘనంగా కోటమ్మ ఉత్సవాలు



పోతురాజుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో ఆదివారం కోటమ్మ దేవాలయంలో నిర్వహించిన ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.రెండు రోజులపాటు జరిగిన ఉత్సవాల సందర్భంగా ఆదివారంరోజు కోటమ్మ మాతాకి గ్రామంలోని భక్తులు పలు రకాల పిండివంటలు తయారుచేసి నైవేద్యం సమర్పించేందుకు ఒగ్గు కళాకారులు (బీర్లవారు)డోలు, వాయిద్యాలు,డప్పు చప్పుళ్ల మధ్య వీధివీధిలో కలియ తిరుగుతూ దేవాలయం వరకు భారులు తీరారు.మధ్యాహ్నం అమ్మవారిఆలయం ఆవరణంలో జోగిని చేత భవిష్యవాణి కార్యక్రమం జరిగింది.అనంతరం పోతురాజుల విన్యాసాలు,శివ సత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి.ఈ సందర్భంగా గ్రామస్తులతోపాటు మండలంలోని వివిధ పార్టీల నాయకులు,చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.దీంతో గ్రామం అంతా శ్రీ కోటమ్మవారి నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జడ్పీటీసీ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి పోమాలపల్లి గుట్ట పైన వెలసిన వెంకటేశ్వర స్వామి వారి ఆలయం జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఆదివారం కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రావణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జడ్పీటీసీ దంపతులను శాలువ పూలమాలలో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాములు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పీటీసీ దంపతులు పాల్గొని అన్నదానం చేశారు. 5 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు నియోజకవర్గంలోని అన్ని మండలాలో నుంచి భారీగా భక్తులు తరలి వస్తారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ పంతులు, మాజీ జడ్పీటీసీ నర్సింగ్‌రావు, బోర్డు మెంబర్లు, మాజీ సర్పంచి జగన్‌రెడ్డి, అంజయ్య, పూజారి వెంకటేశ్వర శర్మ, పోమాల్‌పల్లి గ్రామ సర్పంచి నిద్ర కృష్ణయ్య, డీప్యూటీ సర్పంచి రమేష్, వెంకటేష్‌గుప్త, నిర్దవెల్లి గ్రామ సర్పంచి వెంకటయ్య,డీప్యూటీ సర్పంచు మల్లేష్, భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ దంపతులు తదితరులు